# మినీకథ

చీర్ల వర్తకుడు వచ్చాడనే వార్త ఆఫీసు లోని ఉద్యోగినులందరిలో చిన్న కలకలం రేపింది. ఒకరివైపు మరొకరు కనుసైగలు, కబురంపకాలు, అన్నీ క్షణాల మీద జరిగిపోయాయి. మొత్తానికి అయిదు నిముషాల్లో ఆఫీసులోవున్న ఆడవాళ్ళంతా మెట్లకింద అప్పుడే వెలిసిన చీర్ల దుకాణంలో వున్నారు. ఎన్ని రంగులో! మరెన్ని హంగులో! కళ్ళు మిరిమిట్లు గొలిపే మెరుపు. అందమైన డిజైన్లు—. అందరూ ఆత్రంగా. ఆశ్చర్యంగా. అపురూపంగా చూస్తున్నారు. ఖరీదులు విని 'అమ్మో' అని అంతలోనే చిన్నబుచ్చుకుంటున్నారు.

ఆఫీసుగర్ల్ దుర్గమాత్రం ఆఫీసులో ఫైళ్ళు అటూ యిటూ పెడుతూ కాలుగాలిన పిల్లిలా తిరుగుతోంది. ఆమె మనసెప్పుడో కిందకి దిగి చీరల ఎంపికలో విహరిస్తోంది.

పది నిముషాల్లో అంతా తలొక చీరా తీసుకుని వచ్చేశారు. వరలక్ష్మి అందరి కంటె అందమైనదీ. ఖరీదైనదీ కొనుక్కుని గర్వంగా వచ్చింది.

ఆడవాళ్ళంతా పైకిరాగానే. ఏదోవంకతో దుర్గ కిందకి తుర్రుమంది. అయిదే నిమిషాలలో ఓ చీర ఎంపికచేసుకుని వచ్చేసింది.

* * *

ఆరోజు తను రెండు వందల రూపాయలు పెట్టి అపురూపంగా కొనుక్కున్న చీర కట్టుకుని. తీర్చిదిద్దినట్టు టాయిలెట్ చేసుకుని ఆఫీసులో అడుగుపెట్టిన వరలక్ష్మి గతుక్కుమంది.




అదే చీర— అదే పూలు— అదే రంగు— అదే అందం దిహూళ అదే ఖరీదు—

సహజంగా అందంగా వుండే దుర్గ ఆ చీర కట్టుకొని పొందికగా స్టూలుమీద కూర్చుని వుంది. వరలక్ష్మి చీర అందంగా వుంటే- దుర్గ చీర కట్టుకోవడంవల్ల చీర అందం రెండింతలైంది. ఆఫీసులో ఎన్నో జతల కళ్ళు అటూఇటూ ఒకటికి పదిసార్లు మార్చి మార్చి చూశాయి. కొన్ని కళ్ళల్లో ఆశ్చర్యం కొన్ని కళ్ళల్లో హేళన— మరి కొన్ని కళ్ళల్లో కసితీరిన తృప్తి—.

వరలక్ష్మి క్యాడర్. ఆఫీసు గర్ల్ క్యాడర్ కన్న మూడు మెట్లు ఎక్కువ. అలాంటిది ఆమె. తనూ ఒకేలాంటి చీర కట్టుకోవడం ఎంత నామోషీ!

పధ్నాలుగు వందలు సంపాదించే తనకీ. ముష్టి మూడొందల జీతగత్తెకి ఒకటే హోదానా?—

వరలక్ష్మికి మనసు కలతపడి తల నొప్పి వచ్చింది. పర్మిషన్ తీసుకుని మధ్యాహ్నం ఇంటికెళ్ళిపోయింది.

* * *

"మీ చీర చాలా బాగుంది. ఇదెప్పుడు కొన్నారు?" అంది మిత్రురాలు వరలక్ష్మి చీర వంక ఆశ్చర్యంగా చూస్తూ.

"అబ్బే! మొన్న రెండొందలు పెట్టి కొన్నాను చూడండి చీర - దానిమీద వేరే రంగు అద్దించాను" అంది వరలక్ష్మి.

"అరె! అప్పుడే రంగుపోయిందా?" అంది ఆమె మరీ ఆశ్చర్యపడిపోతూ—

"కాదు. నా కెందుకో ఆ రంగు నచ్చలేదు" అని తుంచేసిన వరలక్ష్మి అంతర్యం కాస్పేపటికి కానీ ఆ మిత్రురాలికి అర్థం కాలేదు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
1 TGA

డా. వి. వి. కె. రావ్, B.A.
వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్
వివాహము వాయిదా వేయవలసిన అవసరం లేదు. హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రామాస్ క్లినిక్
టి బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 3700 & 4010.
SUVARNA

చంటబ్బాయ్
ఈతరం యువతీ యువకుల ఆరాధ్య రచయిత
మల్లాది వెంకటకృష్ణమూర్తి నవల
ఎదురుచూడని క్లయిమాక్స్‌తో...
ఫిబ్రవరి విడుదల!
అడ్వాన్సు పంపని ఆర్డర్లు అంగీకరించబడవు!
శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, విజయవాడ-2
ఫోన్: 63322
Bachi